# ప్రజాజ్యోతి

## నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

శనివారం । 15 । జూన్ । 2024 పేజీలు: 6




## ఫ్లైఓవర్ పనులను తనిఖీ చేసిన మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ జూన్ 14, (ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా కేంద్రంలో మర్రిగూడ ఫ్లైఓవర్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే కుడి వైపు 3 లైన్ల పనులను పూర్తి చేసి నెలలోపు ట్రాఫిక్ ని సైతం అనుమతించాలి .సిక్స్ లైన్ ఫ్లైఓవర్ పనులకు సంబంధించి మిషన్ భగీరథ వాటర్ పైపులైను తక్షణమే మార్చాలి అలాగే టెంపరరీ స్లాబ్స్ పూర్తి చేయాలి మిగిలిపోయిన ల్యాండ్ అక్విజేషన్ పనులను తక్షణమే పూర్తి చేసి చెల్లింపులు చేయాలి త్వరితగతిన పనులు పూర్తి చేసే విషయమై జిల్లా కలెక్టర్, రోడ్లు భవనాల శాఖ అధికారులకు ఆదేశించారు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రోడ్లు భవనాల శాఖ మధుసూదన్ రెడ్డి ,ఎస్ ఈ రాజేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### విద్యను అందించాలి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడం లక్ష్యం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తెల్లగుట్ట జూన్ 14, (ప్రజా జ్యోతి): ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించాలనిరాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలను పంపిణీ చేశారు. చదువుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆందువల్ల తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలందరినీ బడికి పంపించాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడం ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 600 కోట్ల రూపాయలను విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా నల్గొండ జిల్లాకు 50 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏదీ లేదని, విద్యార్థులు పెద్ద లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదవాలని అన్నారు. పాఠశాలల్లో పనులతో పాటు, విద్యార్థులకు యూనిఫార్మ్ ను మహిళా సంఘాల ద్వారా కుట్టించే ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే 13000 కొత్త టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లెముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులతో

..మిగతా 2లో

## ధరణి పోర్టల్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నిటిని పరిష్కరిస్తాం


### కలెక్టర్ హరి చందనా దాసరి



నల్గొండ కలెక్టరేట్ జూన్ 14, (ప్రజా జ్యోతి): ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నిటిని రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని ,డేటా కరెక్షన్ కు సంబంధించిన దరఖాస్తులను 15 రోజులలో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ దాసరి చందన రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ కు తెలిపారు. శుక్రవారం ధరణి, రాష్ట్ర ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్ పై రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్లు,రెవెన్యూ అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించి ధరణి పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ వివరణ ఇస్తూ కోర్ట్ కేసులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తామని, డేటా సవరణకు సంబంధించినవి15 రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. కొన్ని దరఖాస్తుల పై క్షేత్రస్థాయిలో ఇదివరకే తనిఖీ చేయడం జరిగిందని, సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తామని ,స్కానింగ్ సమస్యల వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నట్లు ఆమె

..మిగతా 2లో

# ప్రజల మనసు గెలుచుకున్న జైవీరుడు



### గిరిజన యాత్రకు నేటితో ఏడాది పూర్తి

### గిరిజనులంతా జైవీరుడి వెంటే

హాలియా,జూన్14(ప్రజా జ్యోతి) : సరిగ్గా ఏడాది క్రితం నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో గిరిజన చైతన్య యాత్ర చేపట్టి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడంతో గిరిజన చైతన్య యాత్రకు ఏడాది పూర్తి కావడంతో శుక్రవారం నాగార్జున్ సాగర్ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రాలు గ్రామాలలో కాంగ్రెస్ జెండా ఎగరవేసి పండుగను జరుపుకున్నారు. జానారెడ్డి గౌరవాన్ని నిలబెట్టేందుకు సాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడించేందుకు జై వీర్ రెడ్డి కాంగ్రెస్ జెండా పట్టి గిరిజన చైతన్య యాత్రను పెద్దవూర మండల పరిధిలోని గేమ్యా నాయక్ తండాలో ప్రారంభించారు. పక్షం రోజులు పాటు యాత్రలో జానారెడ్డి తండాలను చేసిన అభివృద్ధిని వివరిస్తూ తండాలకు అందించిన కరెంటు, మంచినీరు, రహదారులు ఇందిరమ్మ ఇల్లు అందించిన ఘనత తన తండ్రి జానారెడ్డిదే అని తండాలలో గిరిజనులతో మాట్లాడుతూ పెద్దాయన విధానాలను అనుసరిస్తూ మమేకమై వారి కష్టాలను తెలుసుకుంటూ యాత్రను చేపట్టారు. యాత్రలో దారి పొడవునా రైతులతో మాట్లాడుతూ కష్టాలను తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగారు. మార్గ మధ్యలో చెట్ల నీడలో భోజనం చేస్తూ యాత్రను కొనసాగించారు. గిరిజన చైతన్య యాత్రను త్రిపురారం

..మిగతా 2లో






## ధరణి పోర్టల్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నిటిని పరిష్కరిస్తాం

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ధరణి దరఖాస్తుల పరిష్కారమై ప్రతిరోజు తహసిల్దారులు ఆర్డీవోలతో సమీక్షిస్తున్నానని, వెంటనే అన్ని దరఖాస్తులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు.

రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ.. ధరణిలో ఉన్న దరఖాస్తులన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని , పోర్టల్ లో ఉన్న దరఖాస్థులన్ని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, ఆర్ డి ఓ లు తహసిల్దార్లతో ప్రతి రోజు సమీక్షించాలని, ,పెండింగ్ ఎక్కువగా ఉన్న మండలాలపై ఎక్కువ దృష్టి సారించాలని తెలిపారు. రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను సైతం త్వరితగతిన పరిష్కరించాలని,వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవోలు, తహసిల్దారులు, ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## ప్రజల మనసు గెలుచుకున్న జైవీరుడు

మొదటి పేజీ తరువాయి...

మండలంలో ముగిసింది. నిత్యం నాయకు లకు కార్యకర్తలకు ప్రజల మధ్యలో ఉంటూ చైతన్య పరుస్తూ 2023 శాసనసభ ఎన్నికల్లో శాసనసభ్యునిగా పోటీ చేసి తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థిపై 55045 ఓట్ల ఆదిక్యత సాధించి ఘన విజయం సాధించాడు.తండ్రిని మించిన తనయుడుగా పేరు ప్రఖ్యాతలు పొందారు.గిరిజన యాత్ర చేపట్టి ఏడాది కాలం పూర్తి అయ్యి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో నాగార్జునసాగర్ ప్రజలు కాంగ్రెస్ జెండాను ఎగరవేసి ఆనందాన్ని పంచుకున్నారు.



## జలాల్ పూర్ అంగన్వాడీలో అక్షరాభ్యాసం



భూదాన్ పోచంపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి): మండలంలోని జలాల్ పూర్ అంగన్ వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం ఐసిడిఎస్ సుపెరవైజర్ పద్మ ప్రాథమిక పాఠశాల ప్రధానపాద్యాయులు విజయలక్ష్మి, జ్యోతి, వి.ఓ సంఘబంధు అధ్యక్షురాలు కలమ్మ నూతనంగా వచ్చిన 7 మంది విద్యార్థులచే కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అంగనవాడీ నుండి ప్రాథమిక పాఠశాలకు చేర్పించే విధ్యార్థులకు ప్రీ స్కూల్ సర్టిఫికేట్"ను అందచేస్తూ ప్రైమరికి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగనవాడీ టీచరు సి.హెచ్ మంగ, హెల్పరు జి. జంగమ్మ ప్రీస్కూలు పిల్లలు తలిదండ్రులు హాజరయ్యరు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



మొదటి పేజీ తరువాయి...

పాటు, డైనింగ్ హాల్, టాయిలెట్లను 15 రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. బ్రాహ్మణ వెల్లేములకు త్వరలోనే ఒక్కోటి ఐదు లక్షల రూపాయలతో ఇండ్లు కట్టిస్తామని, 70 కోట్ల రూపాయలతో రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టులో మూడు నెలల్లో నీళ్లు నిప్పి డిసెంబర్ లోపు పూర్తి చేసి సాగునీటి అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థుల చేత సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ, బ్రాహ్మణ వెల్లేముల పాఠశాలను జిల్లాలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని, చదువుకుంటేనే కుటుంబాలు బాగుపడతాయని, మంత్రి కోమటిరెడ్డి ఆశయాల కనుగుణంగా తీర్చిదిద్దుతామని, నియోజకవర్గంలోని 50 పాఠశాలలను పటిష్టపరిచేందుకు, అలాగే విలువలతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ.. పాఠశాలలను మహర్దశకు తీసుకువచ్చే అవకాశం వచ్చిందని, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పనులు చేపట్టడం జరిగిందని, రెండు మూడు రోజుల్లో జిల్లాలో అన్ని పనులను పూర్తి చేస్తామని, అమ్మ ఆదర్శ కమిటీల లో ఉన్న మహిళా సంఘాల ద్వారా విద్యార్థుల తులను పుట్టించడం జరిగిందని , అలాగే పాఠశాల పనులలో అందర్నీ భాగస్వామ్యం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గతానికి భిన్నంగా పాఠశాలలు పున ప్రారంభం కాగానే యూనిఫామ్స్ తో పాటు, పుస్తకాలు ఇస్తున్నామని, రెండవ జత యూనిఫామ్ 10 రోజుల్లో ఇస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ చందనా దీప్తి ,డీఈవో బిక్షపతి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, బ్రాహ్మణ వెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు అంతేకాక టాయిలెట్స్ ను తనిఖీ చేశారు.

# అమ్మాయిలు సినిమాటోగ్రఫీ శిక్షణ నేర్చుకోవడం హర్షనీయం

### అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలి
### నైపుణ్యత అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి
### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ జూన్ 14, (ప్రజా జ్యోతి): నల్గొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల, చర్లపల్లిలోని ఎస్సీ/ఎస్టీ విభాగానికి చెందిన 100 మంది అమ్మాయిలకు సినిమాటోగ్రఫీ నైపుణ్య శిక్షణ కోర్సులు నిర్వహించిన నిలగిరి నిపుణా ప్రోగ్రాం సర్టిఫికెట్ పంపిణీ శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాల ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే మొట్టమొదటిదిగా, 100 మంది అమ్మాయిలను సినిమాటోగ్రఫీ సంబంధిత నైపుణ్యాలను నేర్చుకోవడానికి ప్రోత్సహించింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ప్రారంభమై ఏప్రిల్ 2024 వరకు సాగిన 45 రోజుల కోర్సు థియరీ మరియు ప్రాక్టికల్ శిక్షణ రెండు అందించడం జరిగింది. సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి , జిల్లా ఎస్పీ దీప్తి , మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస రెడ్డి, స్పేస్ అకాడమీ చైర్మన్ శశి ప్రీతం, నటుడు వైభవ్ సూర్య మరియు ఇతర ప్రముఖులు, సాంఘికసంక్షేమ మరియు గిరిజన సంక్షేమ విభాగాల అధికారులు, డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ , కళాశాల ప్రిన్సిపాళ్లు, మేనేజ్‌మెంట్, విద్యార్థులు, మహిళా సమాఖ్య గ్రూపులు, గ్రామీణ అభివృద్ధి నైపుణ్య శిక్షణ కేంద్రం విద్యార్థులు మరియు 100 మంది అమ్మాయిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని డబ్బింగ్ మరియు యాంకరింగ్ విద్యార్థులు జయశ్రీ మరియు శ్రుతి చక్కగా నిర్వహించగా, సినిమాటోగ్రఫీ విద్యార్థులు శ్రుతి మరియు ఆమె బృందం కెమెరా కవరేజీ నిర్వహించారు. రుద్రవరం పల్లవి, ప్రణతి మరియు ఇతర విద్యార్థులు అతిథుల ముందు తమ అనుభవాలను గురించి మాట్లాడారు.

సమావేశంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి, యువత మరియు అమ్మాయిల విద్యకు తన ఆసక్తిని తెలియజేశారు. ఇటీవల ఐటి మంత్రి శ్రీధర్ తో కలిసి అమెరికా పర్యటనలో, అభివృద్ధి చెందిన దేశాలు నైపుణ్య అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాయని, ఇది జీవితంలో విజయం మరియు స్థిరపడే గమ్యంగా ఉన్నదని ఆయన అన్నారు. సినిమాటోగ్రఫీ వంటి నైపుణ్యాలను నేర్చుకోవడానికి మరింత మందివిద్యార్థులను ప్రోత్సహించడానికి తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి ప్రాజెక్టుల గురించి, నల్గొండ చుట్టూ ప్రత్యేకంగా 15 కిమీ రింగ్ రోడ్ మరియు క్లాక్ టవర్ సర్కిల్ వద్ద రూ. 90 కోట్లు ఖర్చుతో సాంస్కృతిక కేంద్రం వంటి ప్రాజెక్టులు త్వరలో రాబోతున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ హరి చందన మాట్లాడుతూ...మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి జిల్లా నైపుణ్య అభివృద్ధి కోర్సులకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఆయన సినిమాటోగ్రఫీ పోర్ట్‌ఫోలియోను నిర్వహిస్తున్నందున, ఈ నైపుణ్యాలను ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ అమ్మాయిలకు నేర్పడానికి ఈ కార్యక్రమం వెంటనే చేపట్టబడిందని ఆమె తెలిపారు.స్పేస్ అకాడమీ చైర్మన్ శశి ప్రీతం మాట్లాడుతూ, మంత్రి మరియు కలెక్టర్ నిర్ణయించిన లక్ష్యాలను సాధించడానికి విద్యార్థులను మార్గనిర్దేశనం చేయడం మరియు నైపుణ్యాలలో నిపుణులుగా తీర్చడం అనేది బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అలాగే, శిక్షణా కాలంలో విద్యార్థులను ఇంటర్న్‌షిప్‌లు, అడ్వాన్స్‌డ్ లెర్నింగ్ మరియు కెరీర్ కౌన్సెలింగ్‌లతో సహకరించడానికి సపోర్ట్ చేయాలని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఆవనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, డిఆర్ఓ రాజ్య లక్ష్మీ, డిఆర్డిఏ నాగిరెడ్డి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, నల్గొండ జడ్పిటిసి, ఆర్టీవో రవి తదితరులు పాల్గొన్నారు.



# పుస్తకాలు విక్రయిస్తున్నారంటూ... నారాయణ పాఠశాల వద్ద ధర్నా

## పుస్తకాల గదిని సీజ్ చేసిన అధికారులు



మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడలోని నారాయణ పాఠశాలలో పెద్ద మొత్తంలో విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్, అడ్మిషన్ ఫీజుల పేరిట పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పాఠశాల వద్ద శుక్రవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పుస్తకాలు అమ్ముతున్నటువంటి నారాయణ పాఠశాల గదిని సీజ్ చేయించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో నారాయణ పాఠశాలలో విద్యార్థుల



తల్లిదండ్రుల దగ్గర నుండి పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు నారాయణ విద్యాసంస్థలతో ములాకత్ అవ్వడం వలన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు అంటే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో యూనిఫార్మ్, పుస్తకాలు, అత్యధిక ఫీజులు, అడ్మిషన్ ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు పాఠశాల యాజమాన్యాలకు తొత్తులుగా మారి విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బంది కి గురిచేస్తున్నారు. ఇలాంటి విద్యాశాఖ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన అన్నారు. మిర్యాలగూడలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్ముతున్నటువంటి నారాయణ పాఠశాల గదిని బీసీ సంఘం నాయకులు ఆందోళన చేసి, అధికారులకు సమాచారం అందించడం తో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది వచ్చి గదిని సీజ్ చేశారు. మిర్యాలగూడ పట్టణంలో ఏ ప్రయివేట్ పాఠశాలలో నైనా పుస్తకాలు,యూనిఫాం అత్యధిక ఫీజులు వసూల్ చేస్తే పాఠశాలల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలో చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు పగిడి జీడయ్య , వెంకటేష్ గౌడ్, తాళ్లపల్లి సురేష్, ఆర్లపూడి శ్రీను, చిలకల మురళి యాదవ్, సిద్ధం రాజు, గంగాధర్, ఉపేందర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వపు బీర్ల ఐలయ్య

## సన్మానించిన ఎంపీటీసీ బుడిగె రేణుక



రాజాపేట, జూన్ 14 (ప్రజాజ్యోతి): రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో యం.పి.టి.సి. బుడిగేరేణుక పెంటయ్య గౌడ్ మాజీ సర్పంచ్ గడిపల్లి శ్రవణ్ కుమార్ అలయకమిటి చెర్మాన్ చింతకింది రాందాస్ అలయకమిటి వైస్ చెర్మాన్ రాచకొండ స్వామి గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్ రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్ యస్.సి సెల్ జిల్లా అధ్యక్షుడు రాంజీ నాయక్ విఠల్ నాయక్ బొంతసుధాకర్ ఇంజనరేశ్ రపోలులక్మరెడ్డి భల్లశ్రీకాంత్ కళ్ళెం పాండు చల్లురిచిన్నపోచయ్య బల్ల యదేశ్ దొంకేనాభాస్కర్ బల్లమురళి గొట్టిపాములసిద్ధిరములు ఆడేపుసత్యనారాయణ బత్తినిపాండు ఎంగాల్దాసువెంకటేశం కలకుట్లసంపత్ కటీకాం ప్రశాంత్ బల్లహరిష్ కటకంగానేశ్ శ్యామల పరమేష్ బల్ల మహేష్ గోలికిరన్ కలకుంట్ల కిషన్ గౌడ్ ఎలిగేటిమధు గడ్డమీది రాజు బీదనిశ్రీధర్ నారాయణలాలయ్య శ్రవణ్ కుమార్ తమ్మలి అశోక్ తదిరధులు పాల్గొన్నారు.

# దళిత సమ్మేళన సభను జయప్రదం చేయాలి

హాలియా,జూన్14(ప్రజా జ్యోతి) : ఈనెల 21వ తారీఖున నల్లగొండ పట్టణంలో జరగబోయే దళిత సమ్మేళన సభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు పోలేరవి నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు లింగాల ప్రభాకర్ శుక్రవారం హాలియా పట్టణంలో బహిరంగ సభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం నిరంతరం సంఘాన్ని చైతన్య పరుస్తూ ప్రభుత్వాలు దళితులకు అందించవలసిన మౌలిక వసతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ హక్కుల కోసం పోరాటం చేస్తుందని తెలిపారు. రాజ్యాంగంలో బాబా సాహెబ్ అంబేద్కర్ దళితులకు అందించిన రాజ్యాంగఫలాల కోసం విద్యాధికులు సామాజికవేత్తలు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. నల్లగొండలో జరగబోయే దళిత సమ్మేళన సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల కన్వీనర్ దుబ్బ కోటేష్,సుధాకర్, దుబ్బ రాములు,పగిడిమర్రి రామయ్య,గాలిమెట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీత మెమోరియల్ స్కూల్‌పై విచారణ

## మూడు రోజుల్లో వివరణ కోరిన ఎంఈఓ సైదా నాయక్

చింతలపాలెం జూన్ 14 (ప్రజా జ్యోతి) :- మండల కేంద్రంలోని శ్రీమతి సీత మెమోరియల్ స్కూల్ నకిలీ ధ్రువ పత్రాలను సమర్పించి స్కూల్ నిర్వహిస్తున్నట్టు గ్రామపంచాయతీ నోటీసులు ఆధారంగా పలు పత్రికల్లో వచ్చిన కథనాల పై స్పందించి ఎంఈఓ సైదా నాయక్ శుక్రవారం స్కూల్లో విచారణ చేపట్టారు. స్కూలుకు సంబంధించి రెండవ బిల్డింగ్ కు ఎటువంటి అనుమతులు లేవని, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ చెల్లదని తమ దృష్టికి వచ్చిందని దీనికి సంబంధించిన పూర్తి పత్రాలతో మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని శ్రీమతి సీత మెమోరియల్ స్కూలుకు నోటీసులు అందించారు. మంగళవారం పంచాయతీరాజ్ అధికారులతో కలిసి సమగ్ర విచారణ ఉంటుందని ఎంఈఓ సైదా నాయక్ అన్నారు. ఈ సందర్భంగా పలువురు యువకులు ఎంఈఓ కు వినతిపత్రం అందజేశారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## గ్రామ సభలలో ప్రజలకు అవగాహన కల్పించిన ఎంపీడీవో

మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజా జ్యోతి ): రాబోయే వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో తగిన చర్యలు చేపట్టాలని మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరి శర్మ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని యాదగిరిపల్లి, కాల్వపల్లి గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నీటి నిల్వలు ఉన్నచోట దోమల వలన వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా మొదలగు వ్యాధులు రాకుండా పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. త్రాగునీటి ద్వారా వాంతులు విరోచనాలు కాకుండా స్వచ్ఛమైన నీరు తాగాలని వివరించారు. అదేవిధంగా వర్షం వచ్చినప్పుడు బయటకు వెళ్లకుండా ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ఇంట్లోనే ఉండాలని చెట్ల కింద ఉండవద్దన్నారు . ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత తీసుకోవాలని చుట్టు ప్రక్కల ఉన్న ఖాళీ స్థలంలో ఉన్న కలుపు మొక్కలను పిచ్చి మొక్కలను తొలగించుకోవాలని సూచించారు. ప్రజలకు హోటల్స్ మరియు చికెన్ మటన్ షాపుల యందు యజమానులకు పరిశుభ్రతను పాటించి విక్రయించాలని తెలియజేశారు . గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యందు యజమానులు నివసించవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అప్పన బోయిన వెంకటమ్మ , వీరారెడ్డి మండల పంచాయతీ అధికారి, విజయ్,లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# వీధిని సొంతలానే ఉపయోగిస్తున్న వ్యాపారస్థులు

## రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారికి జరిమానాలు

## పలువురికి జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు

హాలియ, జూన్ 14(ప్రజాజ్యోతి): హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజారులో రోడ్డు(వీధి)ని ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులకు శుక్రవారం హాలియా మున్సిపల్ కమిషనర్ ఎం డి.మున్వర్ అలీ పలువురికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఎం డి. మున్వర్ అలీ మాట్లాడుతూ హాలియ మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజారులో గత కొన్ని సంవత్సరాలుగా ఆదివారం కూరగాయల సంత నిర్వహిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన అంగడి బజారులోని వ్యాపారస్థులు దుకాణాల ముందు స్థలం ... వీధి బౌండర్ పరిధిలోని స్థలాన్ని వ్యాపారస్థులు సొంత స్థలం లాగే స్థలాన్ని ఆక్రమించి



వ్యాపారం సాగిస్తున్నారు.. ఈ విషయంపై. పలువురు కాలనీ వాసులు పలుమార్లు.. మున్సిపాలిటీ కమీషనర్ కి ఫిర్యాదు చేయగా గతంలో వీధిని ఆక్రమించిన వ్యాపారస్థులకు నోటీసులు జారీ చేసి ఆక్రమించిన స్థలాన్ని అధికారులు కూల్చివేశారు. కొద్ది సంవత్సరాలు ప్రశాంతంగా వ్యాపారస్థుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగింది.. అదేవిధంగా మళ్లీ గత కొద్ది రోజులుగా అంగడి బజారులోని వీధిని వ్యాపారస్థులు కొందరు సొంత స్థలం లా వీధిని ఆక్రమించారు. వీధిని ఆక్రమించిన వ్యాపారస్థులకు నోటీసులు జారీ చేసి వ్యాపారస్థుల ఆధీనంలోని స్థలాన్ని,ఆక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించారు. ఈ జరిమానా కార్యక్రమంలో హాలియా ఎస్ ఐ సతీష్ రెడ్డి,పోలీసులు, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





# నూతన భవన నిర్మాణాలకు స్థల పరిశీలన

**మంత్రి ఉత్తమ్ ఆదేశాల మేరకు కదిలిన యంత్రాంగం, నాయకులు**
**మండలం ఏర్పడిన 8 సంవత్సరాల తర్వాత పరిపాలన భవనాలకు మోక్షం**
**3 కోట్ల నిధులు మంజూరు**



చింతలపాలెం జూన్ 14 (ప్రజా జ్యోతి) :- మండల నాయకుల తో కలిసి తహశీల్దార్ సురేందర్ రెడ్డి శుక్రవారం చింతలపాలెం మండల కేంద్రంలోని పరిపాలన సౌలభ్యం కోసం నిర్మించనున్న ప్రభుత్వ కార్యాలయ భవనాలకు స్థల పరిశీలన చేశారు. మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు చింతలపాలెం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం,



పోలీస్ స్టేషన్ నూతన భవనాలు ఏర్పాటు కొరకు మండల నాయకులతో కలిసి ప్రభుత్వ భూమిని పరిశీలించడం జరిగిందని, ఒక్కొక్క భవన నిర్మాణానికి కోటి రూపాయలు చొప్పున మొత్తం మూడు కోట్లు మంజూరయ్యాయని తహశీల్దార్ సురేందర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని మేళ్లచెరువు రోడ్డు లో సర్వే నెంబర్ 24 లో ప్రభుత్వ భూమిని గుర్తించి నూతన భవనాలు నిర్మించనున్నారు. చింతలపాలెం మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు స్వంత భవనాలు లేవన్న విషయాన్ని మండల కాంగ్రెస్ నాయకులు మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకువెళ్లారు. మండలం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా పరిపాలన భవనాలు లేకపోవడమేంటని, గత ప్రభుత్వం కొత్త మండలాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ కార్యాలయాలు విస్మరించిందని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కు ప్రభుత్వ కార్యాలయాలకు స్వంత భవనాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపిన వెంటనే నిధులు మంజూరు చేశారని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంట సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, నాయకులు నరాల కొండారెడ్డి, నందిరెడ్డి ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి

తిరుమలగిరి జూన్ 14 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు లోని ఈదుల పర్రె తండా పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఐ శాంతయ్య , మండల నోడల్ అధికారి తిరుమలగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి శ్రీనివాస్ సందర్శించారు గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులను కలిసి వారిని మోటివేట్ చేసి పిల్లలను బడికి పంపే విధంగా చూడగలరని కోరి పాఠశాలకు ఒక ఉపాధ్యాయుని ఏర్పాటుచేసి పాఠశాలను పున ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉచిత పాఠ్య పుస్తకములు యూనిఫామ్స్ మధ్యాహ్న భోజన పథకం లో భోజనం అందించబడును కావున గ్రామ ప్రజలందరూ పాఠశాలలో విద్యార్థులను చేర్పించవలసిందిగా కోరుచున్నారు ఈ కార్యక్రమంలో సి ఆర్ పి సి హెచ్ నరేష్ ఉపాధ్యాయుడు పాము కుంట వెంకన్న గారు మరియు అంగన్వాడీ టీచర్ ఏ అనిత గ్రామస్తులు పాల్గొన్నారు

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి

కోదాడ టౌన్ జూన్ 14 ( ప్రజా జ్యోతి):

పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణ పరిధిలోని గుడిబండ రోడ్డుకు సమీపంలో శుక్రవారం చోటు చేసుకున్నది.మృతుడు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పొందూరు రామారావు (52) గత 20 సంవత్సరాల నుండి గేదెల మేపుకుంటూ పాల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పొందూరు రామారావు సొంత గ్రామం నల్లబండగూడెం గత 30 సంవత్సరాల క్రితం గుడిబండ రోడ్డు లోనే భవాని నగర్



కోదాడలో స్థిర నివాసం ఏర్పరచుకున్నాడు. రోజు మాదిరిగానే శుక్రవారం నాడు మేతకు గుడిబండ రోడ్డు సమీపంలో గేదెలను తోలుకొని వెళ్ళినాడు.సుమారు మూడు గంటల సమయంలో వర్షం పడుచుండగా గేదెలను తోలుకొని ఇంటికి వద్దామనుకునే సమయంలో ఒక్కసారిగా మెరుపులు రావడంతో పిడుగు పడి రామారావు అక్కడికక్కడే మృతి చెందినారు.




## మండల పరిధిలో కొనసాగుతున్న మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల సర్వే

మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజా జ్యోతి ): జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన ఆదేశాల మేరకు మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ సర్వే ప్రతి గ్రామంలో ఈ నెల 10 వ తేదీ నుండి నిర్వహిస్తున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ తెలిపారు. సర్వేలో భాగంగా శుక్రవారం మండలంలోని అవంతిపురం, కాల్వపల్లి, సుబ్బారెడ్డిగూడెం, జాలుబాయితండా, ఆలగడప గ్రామాలు సందర్శించామన్నారు ఈ నెల 19 సర్వే పూర్తి చేసి నివేదికలు పంపాల్సిందని, ప్రతి గ్రామంలో ఇంటి యజమానులు వారి ఇంటి నల్ల కనెక్షన్ నమోదు చేయించుకొనుటకు వారి ఆధార్ కార్డు మరియు సెల్ ఫోన్ నెంబరు పంచాయతీ కార్యదర్శి ఇచ్చి వారి ఇంటి ముందర ఫోటో దిగి పేర్లు నమోదు చేయించుకోవాలని వివరించారు.సర్వే కార్యక్రమంలో ఎంపీఓ వీరారెడ్డి, సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు దుర్మరణం



మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజా జ్యోతి ): ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడి యువకుడు మృతి చెందిన సంఘటన అడవిదేవులపల్లి మండల శివారులో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పచ్చిపాల లక్ష్మీనారాయణ (30) సొంత పనులు ముగించుకొని తెల్లవార జామున తిరిగి ముది మాణిక్యం వెళ్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బోధి సత్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

తిరుమలగిరి జూన్ 14 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ,జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా శుక్ర వారం నాడు ప్రభుత్వ స్కూల్ లో చదువుకొనే విద్యార్థుల కోసం ఇంగ్లీష్ విద్యను బలోపేతం చేయడానికి ఇంగ్లీష్ వ్యాకరణం , భాషా స్పీచ్ , వక్యాబులరీ పెంచడం కోసం ఇంగ్లీష్ పుస్తకాలను ఉపాధ్యాయులకు బోధిసత్వ ఫౌండేషన్ అధ్యక్షులు పులిగిల్ల వీరమల్లు యాదవ్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రో వెంకట రాజయ్య మాట్లాడుతు ఈ ప్రపంచంలో ఇంగ్లీష్ విద్యా చాలా అవసరమని పోటీ ప్రపంచంలో నిలదొక్కు కోవాలంటే ఇంగ్లీష్ విద్యా అవసరమని అన్నారు.ప్రభుత్వం ఇంగ్లీష్ విద్యను సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో బలోపేతం చేయడం సంతోషం అన్నారు ప్రభుత్వ స్కూల్ లో చదువుకొని విదేశాలలో స్థిరపడిన ఎన్ ఆర్ ఐ %×% లు ప్రభుత్వ స్కూల్ లను దత్తత తీసుకోవాలని కోరారు తిరుమలగిరి ప్రభుత్వ స్కూల్ యాజమాన్యం ప్రో,వేంకట రాజయ్య ను సన్మానించారు కార్యక్రమంలో తిరుమలగిరి ఎం ఈ ఓ శాంతయ్య, ప్రధాన ఉపాధ్యాయులు జి హెచ్, ఎం దామెర శ్రీనివాస్ , వీరన్న రాజు జానయ్య, వెంకన్న, పుల్లయ్య, శ్రీనివాస్, రాజేశ్వరి, ఉపేంద్ర, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు



# ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలపై చర్య తీసుకోవాలి

**నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల మోత**



తిరుమలగిరి జూన్ 14 (ప్రజా జ్యోతి): విద్య హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులతోపాటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పాఠశాలలోనే తీసుకోవాలని అనే స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం నాడు కాంగ్రెస్ అనుబంధ సంస్థ అయినా ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో మండల విద్యాధికారి శాంతయ్యకు వినతిపత్రం అందజేశా రు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి మండల శాఖ అధ్యక్షులు పానుగంటి గణేష్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలన్న నిబంధనలను ఉల్లంఘించిన తిరుమలగిరి మున్సిపల్ తో పాటు మండల పరిధిలో ఉన్న ప్రైవేటు పాఠశాల యజమానులు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు , దీంతో నిరుపేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అని చెప్పారు అలాగే పాఠశాలల్లో నోటు బుక్స్ పాఠ్య పుస్తకాలు టై , బెల్ట్ తదితర సామాగ్రిని విక్రయించవద్దన్న నిబంధన ఉన్నప్పటికీ కూడా అట్టి నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గోపాల్ దాస్ రాజు పరమేష్ నరేష్ ప్రవీణ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు వినియోగించుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలి

## సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక



గరిడేపల్లి జూన్ 14(ప్రజా జ్యోతి): ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు వినియోగించుకొని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం ఇచ్చే అన్ని సౌకర్యాలను వినియోగించుకొని బాగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని, తద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అందరూ ఇష్టంగా కష్టపడి చదువుకోవాలని,ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. నిష్ణాతులైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటారని,వారి బోధనతో విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందని, తెలిపారు. ఇందులో భాగంగా ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్, అడిషనల్ కలెక్టర్ ప్రియాంక చేతుల మీదుగా పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, ,3 డిజిటల్ బోర్డులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి.శ్యాం ప్రసాద్, ఎంపీడీవో వనజ, తహసిల్దార్ బి.కవిత, ఎంపీటీసీ షేక్ మున్నిషా చాంద్ పాషా, ఎంపీఓ షేక్ మౌలానా, ఏపిఎం శ్రీనివాస్,ఏఈ కురుమయ్య, ఎపిఓ సురేష్,వరుణ్, ప్రధానోపాధ్యాయులు ఎం.సువర్ణ, పి.ఉమా,సిఆర్ పి లు రామకృష్ణ,అశోక్, వెంకటేశ్వర్లు, కళాకారుడు బి.నరసయ్య,విద్యార్థినీ, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# బైక్‌పై నుండి పడి వ్యక్తి మృతి



మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజా జ్యోతి ): ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మిర్యాలగూడ మండలం కొత్తగూడెం శివారులో జరిగింది. రూరల్ ఎస్సై కే నరేష్ కుమార్ కథనం మేరకు దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన జింకల సైదులు(40) తన కూతురు మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో పరామర్శించి, తిరిగి బైక్ బైక్ బత్తలపాలెం వెళుతుండగా కొత్తగూడెం శివారులో బైక్ అదుపుతప్పి మట్టీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుని భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలి

## ఎంపిటిసి జూలకంటి వెంకట్ రెడ్డి

పెన్ పహాడ్ ప్రతినిధి జూన్14(ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ సభ్యులు జూలకంటి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో కార్మికులను ఏర్పాటు చేయగా కరోనా సమయంలో వారిని తొలగించారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పరిశుభ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రతి పాఠశాలకు అటెండర్ ను నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



# బ్లడ్ డోర్స్ డే సందర్భంగా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్లో స్వచ్ఛంద రక్తదానం చేసిన యువతియువకులు

నల్లగొండ జూన్ 14, (ప్రజా జ్యోతి): జూన్ 14న ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ భవన్లో జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో నకిరేకల్ పట్టణానికి చెందిన బాణాల పద్మా వెంకట్ రెడ్డి 12 వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు కట్టంగూరు మండలం బొల్లెపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ వృత్తి చేస్తున్న యువకులు ఊట్కూరు చందు పందుల రమేష్ యువకులు స్వచ్ఛందంగా బ్లడ్ సెంటర్ వచ్చి రక్తదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి వారిని అభినందిస్తూ ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని సమాజంలో రక్తంతో బాధపడేవారు రోజురోజుకు పెరుగుతున్నారని వారి అవసరాలకు అనుగుణంగా ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యంగా చదువుకున్న యువతీ యువకులు ప్రజల్లో అవగాహన కల్పించాలని రక్తదాతను ప్రోత్సహించాలని జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈరోజు రాష్ట్ర స్థాయిలో గవర్నర్ అవార్డులు తీసుకోవడం జరిగిందని సంస్థ సేవలకు సహకరిస్తున్న రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులకు రెడ్ క్రాస్ మెంబర్స్ కి యూత్ వాలంటీర్స్ కి జిల్లా ప్రతినిధులకు ప్రజలకి ప్రతి ఒక్కరు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ వాలంటీర్ ఎన్నమల్ల అంజయ్య బాణాల వెంకట్ రెడ్డి రెడ్ క్రాస్ సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ మినాద్ సద్దాం హుస్సేన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# బ్లడ్ డోనర్ మోటివేటర్ అవార్డు అందుకున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల



నల్లగొండ జూన్ 14, (ప్రజా జ్యోతి): నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ప్రతిక్ ఫౌండేషన్ బాధ్యులు గుమ్ముల మోహన్ రెడ్డి బ్లడ్ డోనర్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం హైదరాబాదులోని రాజ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి బుర్ర వెంకటేశం చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా పలుమార్లు రక్తదాన కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో అత్యధికంగా బ్లడ్ డొనేషన్ చేసినందుకు గవర్నర్ కార్యదర్శి గుమ్మలకు అవార్డు అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, కోశాధికారి శ్రీ మార్రెడ్డి శ్రీనివాస రెడ్డి, జెడ్ పి టి సి వంగూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.



# రియాన్ష్ పుట్టినరోజున నోట్ బుక్స్ పంపిణీ

భూదాన్ పోచంపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి): మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వర్కల రియాన్ష్ గౌడ్ పుట్టిన రోజు వేడుకల సంధర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ స్టేషనరీ మరియు ఫ్రూట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాదగిరి ప్రభాకర్ శ్రీనివాస్ మధు వర్కల రమేష్ గౌడ్ వర్కల భానుచందర్ గౌడ్ వర్కల అజయ్ గౌడ్ పంతగి వినాయ్ చారి విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



నార్కట్ పల్లి జూన్ 14( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం షా పల్లి గ్రామ మాజీ సర్పంచ్ సిద్ధ గొని స్వామి గౌడ్ మాతృమూర్తి సిద్ధగోని లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదినకర్మకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శుక్రవారం హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట పుల్లెంల అచ్చాలు గౌడ్, అలుగువెల్లి రవీందర్ రెడ్డి, సట్టుసత్తయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, ప్రజ్ఞా పురంసత్యనారాయణ, వేముల సత్తయ్య గౌడ్, గాయం శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లచ్చిమల్ల సైదులుకు ఘన నివాళి

పెన్ పహాడ్ ప్రతినిధి జూన్ 14(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సభ్యులు సీనియర్ ఉపాధ్యాయులు లచ్చిమల్ల వెంకన్న తండ్రి లచ్చిమల్ల సైదులు మరణించడంతో చీదెళ్ళ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యడ్ల వెంకట రెడ్డి. మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి మృతుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలోచింత రాంబాబు, పరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లకమళ్ళ కృష్ణ, కామల్ల రాములు, కామల్ల వీరయ్య, లకమల్ల సోమయ్య, పోతురాజు గోపయ్య తదితరులు పాల్గొన్నారు.





# బ్యాంక్ ఎన్నికలలో 5 నామినేషన్లు తిరస్కరణ

భూదాన్ పోచంపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి): దీ పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం 5 నామినేషన్లను తిరస్కరించినట్లు ఎన్నికల అధికారి జి.శ్రీనివాస్ తెలిపారు. జనరల్ కేటగిరీలో అమృతం అశోక్, పెరికేటి నరసింహచారి, విడం చక్రపాణి, ఎస్సీ ఎస్టీ కేటగిరీలో కుక్క రాజు, చేర్క లక్ష్మమ్మ నామినేషన్లను తిరస్కరించారు. జనరల్ లో 33, మహిళల్లో 6, ఎస్సీ ఎస్టీ కేటగిరిలో నలుగురు అభ్యర్థులు మొత్తం 43 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించాలని

# విద్యుత్ ఏఈకి వినతి



మునగాల జూన్ 14 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని నరసింహుల గూడెం గ్రామంలోని దళితవాడలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం స్థానిక గ్రామస్తులు శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్తు శాఖ కార్యాలయం నందు ఏఈ వికాస్ కు తమ కాలనీ నందు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారం చూపాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సోమపంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ కాలనీ నందు గృహ అవసరాల కోసం వినియోగించే విద్యుత్తు కలెక్షన్ కు ప్రత్యేక లైను వేయకుండా ఎన్నో ఏళ్ల నుండి రైతుల పంట పొలాలకు వినియోగించే లైన్ నుండే విద్యుత్ సరఫరా జరుగుతుందని, తద్వారా తీవ్రమైన గాలి దుమారం, వర్షాలు వచ్చినప్పుడు పంట పొలాల వద్ద విద్యుత్తు వైర్లపై చెట్లు మరియు చెట్ల కొమ్మలు విరిగిపడి విద్యుత్ వైర్లు తెగి అంతరాయం కలిగితే తమ కాలనీ మొత్తం చీకట్లు అలుముకుంటున్నాయని, నిన్న కురిసిన వర్షం వల్ల రాత్రి మొత్తం కాలనీ ప్రజలు కరెంటు సరఫరా లేకపోవడంతో చీకట్లోనే ఉండవలసి వచ్చింది అని ఆవేదన వ్యక్తం చేశారు, కావున విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తమ కాలనీలోని కొన్ని వీధులకు సరఫరా అవుతున్న విద్యుత్తును రైతుల పంట పొలాల విద్యుత్తు లైను నుండి వేరుచేసి రెండు కుండ ట్రాన్స్ఫార్మర్లు మరియు ఐదు కరెంటు స్తంభాలు మంజూరు చేసి శాశ్వతంగా తమ కాలనీ కి ప్రత్యేక కరెంటు లైను పునరుద్ధరించాలని వారు ఈ సందర్భంగా కోరారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నందిపాటి శేఖర్ ,పోకల వెంకన్న, పోకల గామయ్య ,సోమపంగు వెంకన్న, ఎస్ వెంకటేశ్వర్లు, అంబేద్కర్, కాంపాటి ప్రశాంత్, పిడమర్తి ప్రశాంత్, పిడమర్తి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు అందించిన వినతి పత్రాన్ని అందుకున్న విద్యుత్ శాఖ ఏఈ వికాస్ వెంటనే స్పందించి సంబంధిత డీఈ కి సమాచారాన్ని అందించి వీలైనంత త్వరగా నరసింహులగూడెం దళితవాడలో అదనపు ట్రాన్స్ఫార్మర్లు మరియు కరెంటు స్తంభాలు మంజూరు చేయించి శాశ్వతంగా కరెంటు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# చౌటుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తా

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

చౌటుప్పల్ జూన్ 14 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మున్సిపాలిటిలోని అన్ని వార్డులలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి లో ఆదర్శనంగా తీర్చిదిద్దుతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పురపాలక సంఘం సమగ్ర అభివృద్ధి సమీక్ష లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ లో పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.నిర్మాణం లో ఉన్న సిసి రోడ్లు, అంతర్గత డ్రైనేజీ, నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మున్సిపల్





చైర్మన్ వెన్ రెడ్డి రాజుతో కలిసి పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకు ముందు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు ఒకరికి ఒకరు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. నాలాల పై చేపట్టిన అక్రమ నిర్మాణాలు తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు.పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు.మొదట సొంత జాగా ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు



నిర్మిస్తామన్నారు. సొంత స్థలం లేని వారికి పట్టాలు పంపిణీ చేసి ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. గత పాలకుల చేతిలో తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కు పోయిందని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో పేద ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తామని చెప్పారు.ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని రెండు లక్షల మెజార్టీతో గెలిపించిన భువనగిరి, మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏఎంఆర్ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ జూన్ 14, (ప్రజా జ్యోతి): రానున్న మూడు, నాలుగు నెలల్లో బ్రాహ్మణ పెళ్లెముల రిజర్వాయర్ను నీటితో నింపి 65 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా నార్కెట్పల్లి మండలం తన సొంత గ్రామమైన బ్రాహ్మణ వెల్లెములలో ఉన్న ఏఎంఆర్ ప్రాజెక్టులు భాగమైన





బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టును నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం బ్రాహ్మణ వెల్లెముల పూర్తికి చర్యలు తీసుకోలేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు పూర్తి కి కృత నిశ్చయంతో ఉన్నారని, అందులో భాగంగానే డిసెంబర్ లోపు బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టును పూర్తి చేసి 65 వేల నుండి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. మూసి ప్రక్షాళనతో నల్గొండ జిల్లాను పూర్తిగా శాశ్వతంగా ఫ్లోరైడ్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. 40 వేల కోట్ల రూపాయలతో మూసి ప్రక్షాళనకు కంకణం కట్టుకున్నట్టున్నారని, ఆరు నెలల్లో మూసి సీవరేజ్ ప్లాంట్ ఏర్పాటు చేసి రానున్న మూడున్నర సంవత్సరాలలో మూసిని స్వచ్ఛమైన నదిగా తీర్చిదిద్దుతామని మంత్రి వెల్లడించారు. మంత్రి బ్రాహ్మణ వెల్లెముల పంప్ హౌస్,రిజర్వాయర్ కట్టను పరిశీలించారు. ఈ కార్యక్రమంలోనక్రికల్ శాసనసభ్యులు వేముల వీరేశం జిల్లా కలెక్టర్ నరసింహ హరిచంద్ర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవ సందర్భంగా అన్నదానం

మునగాల జూన్ 14 ప్రజా జ్యోతి: మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ గ్రామానికి చెందిన ఇంటూరి కొండయ్య-అనిత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండయ్య - అనిత దంపతుల కుమార్తె శైలజ తో పాటు వృద్ధాశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

మునగాల జూన్ 14 (ప్రజా జ్యోతి): జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) నిర్వహించిన పోటీ పరీక్షలలో మునగాల మండల కేంద్రంలో ఉన్న



స్థానిక ఆదర్శ పాఠశాలకు చెందిన ఎస్. ఉదయ్, వి. వెంకట మోహిత్, డి. ఉషా వర్షిని లు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు ఈ స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవ కార్యక్రమం

మునగాల జూన్ 14 ప్రజా జ్యోతి: మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన చేసి సంవత్సర కాలం కావస్తున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవ కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు బిందెలతో నీటిని తీసుకొని వచ్చి బొడ్రాయికి జలాభిషేకం చేసి పసుపు కుంకుమ వేసి కొబ్బరికాయలు కొట్టి నమస్కరించుకున్నారు.

